ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 10.12.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సర్వజనుల హక్కులు, గౌరవం కాపాడేందుకు డిజిటల్ సమానత్వం అవసరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ అన్నారు.
2. గత పదేళ్లుగా ప్రభుత్వ పాలన పారదర్శకతతో, పౌరులు కేంద్రబిందువుగా సాగుతోందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.
3. రాజ్యసభ అధ్యక్షుడు జగ్ దీప్ ధన్కర్ పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఆయనపై ఈ రోజు అవిశ్వాస తీర్మానం నోటీస్ ఇచ్చాయి.
4. మన దేశంలో మహిళా కార్మిక శక్తి 2017 సంవత్సరం నుంచి 2023 నాటికి గణనీయంగా పెరిగిందని తాజా అధ్యయనంలో వెల్లడైంది.

-----------------------------

**President:** సర్వజనుల హక్కులు గౌరవం కాపాడేందుకు సమానమైన డిజిటల్ వాతావరణం అవసరమని రాష్ట్రపతో ద్రౌపది ముర్మూ చెప్పారు. ఈరోజు మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రపతి సైబర్ నేరాలు వాతావరణంలో మార్పులు మానవ హక్కులకు కొత్త ముప్పులుగా పరిణామించాయని అన్నారు. డిజిటల్ శకం పరివర్తన

తీసుకువచ్చినప్పటికీ సైబర్ దౌర్జన్యం డీప్ ఫేక్ ప్రైవేట్ సమస్యలతో పాటు తప్పుడు సమాచారం వ్యాప్తి అనే పెను సమస్యను తీసుకుని వచ్చిందని ఆమె అన్నారు. భారత్ పేదరిక నిర్మూలనకు కొత్త విధానాలను అమలుచేసి యువజనులకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్రపతి అన్నారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రచురించిన మూడు పుస్తకాలను ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు.

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆకాశవాణికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, జాతీయ న్యాయ సేవ ప్రాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ బి.ఆర్.గవాయి ఏడు కోట్ల 70 లక్షలకు పైగా కేసులను ఈ ఏడాది జాతీయ లోక్ అదాలత్తులు మూడుసార్లు నిర్వహించడం ద్వారా పరిష్కరించామని ఆయన చెప్పారు.

**NSD**

----------------------------------

**Kiren Rijiju:** పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా జరగడం ముఖ్యమని అంటూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు  చర్చల పైన దృష్టి కేంద్రీకరించాలని ప్రతిపక్ష సభ్యులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలు ఫలవంతంగా జరగాలని భావిస్తుందని ప్రతిపక్షాలు ఇందుకు సహకరించాలని ఆయన చెప్పారు. భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు సంబిత్ పాత్ర కూడా సభలో కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నందుకు ప్రతిపక్షాలను విమర్శించారు. పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన సభలో ప్రవర్తనకు గాను ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని తీవ్రంగా విమర్శించారు. పార్లమెంట్ ఉభయసభల్లో ఈరోజు కూడా ప్రతిష్టంబన

కొనసాగడంతో లోక్‌సభ రాజ్యసభ రేపటికి వాయిదా పడ్డాయి. ఈ వారంలో ఇవాళ రెండో రోజు కూడా అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య ఆరోపణలు ప్రత్యారోపణలు నెలకొనడంతో సభలో గందరగోళ పరిస్థితి కొనసాగింది.

**NSD**

---------------------------

**JITENDRA CIC**: గత పది ఏళ్ళలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో ప్రభుత్వ పాలన పారదర్శకతతో పౌరులు కేంద్ర బిందువుగా సాగుతోందని కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు. న్యూఢిల్లీలో ఈరోజు కేంద్ర సమాచార కమిషన్ 16వ వార్షిక సదస్సులో మాట్లాడుతూ ఆయన కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో 80 శాతానికి పైగా పనిని 2018 నాటికి ఆన్లైన్ పనిగా మార్చామని చెప్పారు. గత పది ఏళ్లలో సమాచార హక్కు ఫిర్యాదుల్లో పెరుగుదల ఉందని దీనివల్ల పాలన యంత్రాంగంలో పారదర్శకత ఉందని ఫిర్యాదుల పరిష్కారం సమర్థవంతంగా జరుగుతోందని పౌరులకు ప్రభుత్వం పట్ల విశ్వాసం ఉందని తెలుస్తోందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర సమాచార కమిషనర్ హీరాలాల్ సమారియ రాష్ట్ర సమాచార కమిషన్లు సమాచార హక్కు గురించి పౌరులకు అవగాహన కలిగించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించాయని చెప్పారు. పాలనా యంత్రాంగంలో పారదర్శకత పెంచి అనవసరమైన గోప్యతను తొలగించేందుకు రాష్ట్ర సమాచార కమిషన్లు పనిచేస్తున్నాయని సమారియ తెలియచేశారు.

**NSD**

-------------------------

**LS -OPEN DEFECATION FREE VILLAGES:** దేశవ్యాప్తంగా బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల హోదాను యధాతధంగా కొనసాగించేందుకు స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ కింద కేంద్రం వాటాగా ఈ ఏడది నవంబర్ వరకు 1869 కోట్ల రూపాయలకు పైగా విడుదల చేసినట్లు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది. లోక్సభలో ఈరోజు ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ మంత్రిత్వ శాఖ సోక్ పిట్లు వ్యర్ధ పదార్థాల స్థిరీకరణ చెరువులు వికేంద్రీకృత వ్యర్థజల శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 56 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు, 1,40,000 కు పైగా పాఠశాలలు అంగన్వాడీల్లో మరుగుదొడ్లు 64 వేల కమ్యూనిటీ పారిశుద్ధ్య సముదాయాలను ఇంతవరకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించినట్లు చెప్పారు.

**NSD**

---------------------------

**RS-ELCTIONS**: రాజ్యసభ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ లో స్థానాలకు ఈరోజు ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు వేశారు. బీడా మస్తాన్రావు సన సతీష్ బాబు ఆర్ కృష్ణయ్య ఈరోజు తమ నామినేషన్లు చేస్తారు. మస్తాన్ రావు సతీష్ బాబు తెలుగుదేశం పార్టీ తరఫున ఆర్ కృష్ణయ్య భారతీయ జనతా పార్టీ తరఫున రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎదుట ఈరోజు అసెంబ్లీ భవనంలో తమ నామినేషన్లు వేశారు.

**NSD**

-----------------------

**Rajnath Singh:** రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రష్యా రక్షణ మంత్రి ఆంద్రీ బెలోసోవ్ తో కలిసి భారత రష్యా అంతర్ ప్రభుత్వ కమిషన్ 21వ సమావేశానికి సహాధ్యక్షత వహిస్తారు. సైనిక సాంకేతిక సహకారం పై ఈ సంయుక్త కమిషన్ సమావేశం ఈరోజు మాస్కోలో జరుగుతుంది. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రస్తుతం రష్యాలో మూడు రోజుల పాటు పర్యటిస్తున్నారు. భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక క్షిపణి ప్రయోగ నౌక ఐ ఎన్ ఎస్ tushil ను తన పర్యటనలో భాగంగా ఆయన నిన్న జల పవేశం చేయించారు.

**NSD**

---------------------------

**OPPOSITION - NO CONFIDENCE:** రాజ్యసభ అధ్యక్షుడు జగదీప్ ధంకర్ సభ నిర్వహణలో పక్షపాతం పాటిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఈరోజు ఆయనపై అవిశ్వాస తీర్మానం నోటీసులు సమర్పించాయి. కాంగ్రెస్ సభ్యుడు జయరాం రమేష్ సోషల్ మీడియాలో ఈ విషయం తెలియజేస్తూ ఇందుకుగాను రాజ్యసభ ఉన్నత కార్యదర్శికి నోటీసు సమర్పించామని చెప్పారు. ఇండి కూటమికి చెందిన పార్టీలన్నిటికీ రాజ్యసభ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం సమర్పించడం తప్ప ప్రత్యామ్నాయం లేకపోయిందని ఆయన అన్నారు. ప్రతిపక్షం పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ చర్య తీసుకుందని ఆయన చెప్పారు.

**NSD**

-------------------------------------

**LS – MGNREGA**: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చెల్లింపుల్లో 97 శాతానికి పైగా చెల్లింపులను ఆధార్ చెల్లింపుల వ్యవస్థ ఏపిబిఎస్ ద్వారా జరుపుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఈరోజు తెలియజేసింది. ఈరోజు లోక్సభలో ఒక

ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ 2024 25 ఆర్థిక సంవత్సరంలో జరిపిన 35 కోట్ల లావాదేవీల్లో 34 కోట్ల 45 లక్షల లావాదేవీలను ఈ వ్యవస్థ ద్వారానే నిర్వహించారని చెప్పారు ఈ చెల్లింపు వ్యవస్థను అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక ఉత్తర్ ప్రదేశ్ బీహార్ కేరళ సిక్కిం అగ్రస్థానంలో నిలిచాయని నూతన డిజిటల్ చెల్లింపు వ్యవస్థ ద్వారా 99 శాతానికి పైగా చెల్లింపులు ఇదేవిధంగా జరిగాయని కేంద్రమంత్రి తెలియచేసారు. ఆధార్ ద్వారా నగదు ప్రత్యక్ష బదిలీ వల్ల లబ్ధిదారుల జీవనోపదిపై సానుకూల ప్రభావం ఉందని ఎటువంటి ఆలస్యం కానీ లీకేజ్ కానీ లేకుండా వారి చెల్లింపులు వారికి అందుతున్నాయని ఆయన తెలియజేస్తారు. ఈ ఏడాది జనవరి ఒకటో తారీకు నుంచి ఈ వ్యవస్థను తప్పనిసరి చేసినట్లు ఆయన చెప్పారు.

**NSD**

----------------------

**University Grants Commission**: అండర్ గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు ఉదేశించిన కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ లో వచ్చే ఏడాది నుంచి మార్పులు చేయనున్నట్లు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ప్రకటించింది. యూజీసీ అధ్యక్షుడు ఎం జగదీష్ కుమార్ కమిషన్ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఈ పరీక్ష వ్యవస్థను సమీక్షించి అనేక మార్పులు ప్రతిపాదించిందని విలేకరులకు చెప్పారు. అండర్ గ్రాడ్యుఎట్ పరీక్షలో 12 వ తరగతిలో చదివిన సబ్జెక్ట్ తో సంబంధం లేకుండా ప్రవేశాపరీక్షకి హాజరు కావచ్చని జగదీష్ కుమార్ చెప్పారు.

**NSD**

-------------------------------

**FEMALE LABOUR FORCE**: మనదేశంలో మహిళ కార్మిక శక్తి 2017 సంవత్సరం నుంచి 2020 కి గణనీయంగా పెరిగింది. కార్మిక శక్తిలో మహిళ భాగస్వామ్య రేటు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పెరిగినట్లు ఇందుకు సంబంధించిన ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. గ్రామీణ మహిళ ఎల్.ఎఫ్.పి.ఆర్ 24.6% నుంచి 41.5% పెరిగిందని పట్టణ ప్రాంతాల్లో మహిళ కార్మిక భాగస్వామ్యం రేటు 20.4% నుంచి 25.4% కి పెరిగిందని 2017 2018 సంవత్సరం నుంచి 2022 23 సంవత్సరం వరకు ఈ అధ్యయనం నిర్వహించామని అధ్యయనం చేసిన సంస్థ వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో వివాహిత మహిళలు ఎక్కువగా కార్మిక శక్తిలో ఉన్నారని అవివాహిత మహిళల కంటే ఎక్కువ మంది కార్మికులుగా పనిచేస్తున్నారని కూడా ఈ అధ్యాయంలో వెల్లడైంది.

**NSD**

---------------------

**MUMBAI-BUS ACCIDENT**: ముంబైలోని కుర్ల ప్రాంతంలో నిన్న రాత్రి జరిగిన బెస్ట్ బస్సు ప్రమాదంలో మృతుల సంఖ్య ఏడుకి పెరిగింది. ఈ సంఘటనలో గాయపడ్డ మరో 49 మందికి వివిధ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. బెస్ట్ బస్సు డ్రైవర్ సంజయ మోరేని ఈరోజు కోర్టులో హాజరు పరచగా ఈనెల 21వ తేదీ వరకు పోలీస్ కస్టడీకి పంపించారు .

**NSD**

----------------------

**FOREIGN SECY**: విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రి ఈరోజు జర్మనీ పార్లమెంట్ సభ్యులను న్యూఢిల్లీలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా విదేశాంగ కార్యదర్శి

భారత జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యం సమకాలీన భౌగోళిక అంశాల గురించి వారితో చర్చించారు.

**NSD**

----------------------

**President:** Droupadi Murmu has stressed on the importance of ensuring equitable digital environment that protects the rights and dignity of all. Addressing a programme on the occasion of Human Rights Day in New Delhi today, the President said that cyber crime and climate change are new threats to human rights. She said, the digital era is transformative but it has brought issues of cyber bullying, deep fake, privacy concerns and spread of misinformation. President Murmu said, India stands as a shining example before the world by implementing policies for poverty alleviation, hunger eradication and offering equal opportunities to the youth. On the occasion, President Murmu released three publications of the National Human Rights Commission. In an interview to Akashvani News on Human Rights Day, Supreme Court Judge and Executive Chairman of the National Legal Services Authority (NALSA), Justice B.R. Gavai, said over 7 crore 70 lakh cases were disposed off by organising three National Lok Adalats this year. The Full interview can be heard in our program Surkhiyon Mein at 7:10 PM today.

**Kiren Rijiju**: Union Minister of Parliamentary Affairs, Kiren Rijiju, has emphasized the importance of smooth functioning of parliamentary proceedings, urging members of Parliament to focus on debates and discussions. Mr Rijiju reiterated the government's intent to ensure productive parliamentary sessions and urged cooperation from all Opposition parties. BJP MP Sambit Patra also hit out at the opposition parties over disruptions in the proceedings of the House in Parliament. Talking to reporters outside Parliament, Mr Patra also criticised the Leader of Opposition Rahul Gandhi for his conduct in the House. Logjam continued today in both the Houses of Parliament resulting in adjournments of the Lok Sabha and the Rajya Sabha for the day. This is the second day of this week, which was marred by allegations and counter allegations between the Treasury and the opposition benches.

**JITENDRA CIC**: Union Minister Jitendra Singh has said transparency and citizen-centricity have been fostered in the administration in the last ten years under Prime Minister Narendra Modi's leadership. Addressing the 16th Annual Convention of the Central Information Commission in New Delhi today, the Minister said that more than 80 percent functioning of the Central Government offices was converted into online mode by 2018. He added that the number of RTI complaints witnessed an increase in the last ten years, showcasing the transparency of the administration, effective disposal of complaints and the trust of citizens. Speaking on the occasion, Chief Information Commissioner Heeralal Samariya that the State Information Commissions have organised many workshops and interactive sessions for spreading awareness about RTI among the citizens. He added that all the State Information Commissions are working towards increasing transparency and eradicating secrecy in the administration.

**LS -OPEN DEFECATION FREE VILLAGES:** The Ministry of Rural Development has informed that a sum of over 1,869 crore rupees was released up to November this year as center's share under Swachh Bharat Mission-Grameen to sustain the open defecation free status of villages across the country. In its reply in Lok Sabha today for an unstarred question, the ministry has informed that soak pits, waste stabilisation ponds and decentralised wastewater treatment system are built for the purpose. The statement said that over 56 lakh individual toilets, around 1.4 lakh schools and anganwadi toilets and 64000 community sanitary complexes are built till now under MGNREGS.

**OPPOSITION - NO CONFIDENCE:** The opposition has submitted a no confidence motion against Rajya Sabha Chairman, Jagdeep Dhankhar accusing him of being partisan in functioning in the House. In a social media post, Congress MP Jairam Ramesh said that the notice has been submitted to Secretary General of the Rajya Sabha. He said that all parties belonging to the I.N.D.I.A. group have had no option but to formally submit a no-confidence motion against the Rajya Sabha Chairman for conducting the proceedings of the House allegedly in a partisan manner. He added that the opposition has taken this step in the interest of parliamentary democracy.

**LS – MGNREGA**: The Centre today said that over 97 percent payments were routed through Aadhar Payment Bridge System (APBS) in the transactions made in MGNREGA. In a written reply to a question in the Lok Sabha, Union Minister of Rural Development Shivraj Singh Chouhan informed that out of the over 35 crore transactions made under MGNREGA during the financial year 2024-25, around 34.45 crore transactions were made through APBS. He said, Andhra Pradesh, Karnataka, Uttar Pradesh, Bihar, Kerala and Sikkim were the top performers in the implementation of APBS as they have made more than 99 percent payment through this new digital payment system. The Union minister said that under MGNREGA, payment of wages through Aadhar based DBT has made a positive impact on the livelihood of the beneficiaries as it ensures reaching of benefit at the hands of targeted beneficiaries without any delay or leakage. He further added that APBS has been made mandatory from 1st January this year. MGNREGA is a demand driven wage employment scheme and its implementation responsibility is vested with the states and union territories.

**RS-ELCTIONS**: Three candidates filed their nominations for the Rajya Sabha elections to fill the vacant seats from Andhra Pradesh. Beeda Mastan Rao and Sana Satish Babu, representing the Telugu Desam Party (TDP), and R. Krishnaiah, representing the Bharatiya Janata Party (BJP), submitted their nominations today. The nominations were filed before the Rajya Sabha Election Returning Officer, R. Vanitha Rani, at the Assembly building. Senior leaders and representatives of the respective parties, including state ministers Nadendla Manohar, Kollu Ravindra, Anagani Satyaprasad, Satyakumar Yadav, K. Atchannaidu, P. Narayana, and several MLAs, accompanied the candidates during the filing of nominations.

**Rajnath Singh** Defence Minister Rajnath Singh and his Russian counterpart Andrey Belousov will co-chair the 21st meeting of the India-Russia Inter-Governmental Commission on Military Technical Cooperation in Moscow today.

**University Grants Commission:** (UGC) has announced changes to the Common University Entrance Test (CUET) for undergraduate (UG) and

postgraduate (PG) admissions from next year. Talking to reporters, UGC Chairperson M Jagadesh Kumar said, an expert panel set up by the Commission conducted a review of the exam and proposed several changes. These include computer-based test (CBT) format for CUET-UG. Students will be allowed to appear for CUET-UG in any subject irrespective of subjects studied in Class 12th. CUET-UG will be conducted in 63 subjects instead of 37 from the next session. All CUET-UG exams will have uniform duration of 60 minutes. Mr Kumar said, the concept of optional questions in the exam has been removed and all questions will be mandatory now. Students will be able to appear for maximum of five subjects in CUET-UG from 2025, as against six previously.

**FEMALE LABOUR FORCE**: India has witnessed a substantial rise in female labour force participation rate, LFPR particularly in rural areas, from 2017-18 to 2022-23. A research paper on Female Labour Force Participation Rate stated that rural female LFPR surged from 24.6 percent to 41.5 percent while urban LFPR rose modestly from 20.4 percent to 25.4 percent, from 2017-18 to 2022-23. In rural areas, significant increases are seen in states like Jharkhand with 233 percent growth and Bihar with six-fold growth. Northeastern states have also also showed remarkable growth. Married women in rural areas showed higher participation growth compared to unmarried women. States like Rajasthan and Jharkhand displayed significant growth, particularly among married women. Among the northern states, Punjab and Haryana continued to have low female LFPR. Among the eastern states, rural Bihar had the lowest LFPR in the country, but has shown significant improvements in the recent years - especially for rural married women. Among the Northeastern states, there have been remarkable growth in rural areas, with Nagaland and Arunachal Pradesh leading.

The research paper stated that there have been numerous schemes of the government, especially targeting rural women over the last ten years. These include Mudra loans, Drone Didi scheme and Self Help Groups mobilised under Deendayal Antyodaya Yojana.

**FOREIGN SECY**: Foreign Secretary Vikram Misri met with the members of

German Parliament - Andreas Schwarz, Ingo Gädechens, Gesine Lötzsch, Sebastian Schäfer in New Delhi today. In his interaction, Foreign Secretary emphasized the significance of the India-Germany Strategic Partnership and discussed contemporary global issues of mutual importance.

**MUMBAI-BUS ACCIDENT**: The death toll from the BEST bus accident that occurred in the Kurla area of Mumbai last night has risen to seven. Forty-nine others who were injured in the tragic incident are undergoing medical treatment at various hospitals. Meanwhile, the driver of the BEST bus, Sanjay More, was presented before the court today and was remanded to police custody until 21st December.